## పెండింగ్ ఈ-చలాన్‌లను చెల్లించండి: ఎస్సై

నవతలంగాణ -ధరూర్

వాహనదారులు నిబంధనలు పాటించకపోవడంతో ఈ-చలానా ద్వారా జరిమానా విధించామని, అలాంటి జరిమానాలు తక్షణమే చెల్లించాలని ట్రాఫిక్ ఎస్సై విజయ్ భాస్కర్ వాహనదారులకు సూచించారు. గద్వాల పట్టణ కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం పరిధిలో బుధవారం సాయంత్రం వాహన తనిఖీలు చేపట్టారు. వాహనాలకు సంబంధించి పత్రాలను, ఆర్సీలను పరిశీలించారు. ఆర్‌సీ, లైసెన్సు లేని వారికి ఈ-చలానా ద్వారా జరిమానా విధించారు. సుదీర్ఘకాలంగా జరిమానాలు చెల్లించని వారు వెంటనే చెల్లించాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు భగీరథ మహర్షి జయంతి

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం జిల్లాలో " భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ జి. రవి నాయక్ బుధవారం ఒక ప్రకట నలో తెలిపారు. గురువారం ఉదయం 10:30 గంటలకు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో "శ్రీ భగీరథ మహర్షి జయంతి" ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ ఉత్సవాలకు మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీ చైర్పర్సన్, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కానున్నారని కలెక్టర్ తెలిపారు.

# శుద్ధి లేని జలం..?

- మిషన్ భగీరథ నీటిపై అనుమానాలు
- శుద్ధి చేయడం లేదంటూ ప్రజల ఆరోపణలు
- చర్మ వ్యాధులు వస్తున్నాయంటూ ఆందోళన
- అధికారులు స్పందించాలని వేడుకోలు..

నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఇంటింటికీ తాగు నీటిని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ పథకాన్ని తెచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం ద్వారా నదులు, చెరువుల నీటిని సేకరించి శుద్ధిచేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందిస్తున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గౌరీదేవిపల్లి కొల్లాపూర్ నియోజకవర్గం ఎల్లూరు గ్రామ సమీపంలో మిషన్‌భగీరథ నీటి శుద్ధి ప్లాంట్ ఏర్పాటు చేశారు. ఈ ప్లాంట్‌లో మూడు దశల్లో నీటిని శుద్ధిచేసి సమీప గ్రామాలకు తాగునీరు సరఫరా చేస్తున్నా రు. అయితే నీటిని ప్యూరిపై చేయడంలో అలసత్వం వల్ల చర్మంపై నీటి ప్రభావం పడుతోందని పలు ప్రజాసంఘాల నాయకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

### మిషన్‌భగీరథ నీటిశుద్ధి ప్లాంట్ ఏర్పాటు

ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా మిషన్ భగీరథ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ప్రజలంతా ఆర్‌వో ప్లాంట్ల ద్వారా ఫిల్టర్ చేసిన నీటిని కొనుగోలు చేస్తున్న సందర్భంలో ప్రభుత్వం స్వచ్ఛమైన నీటిని అందించేందుకు మిషన్‌భగీరథ పథకాన్ని అమలుకు శ్రీకారం చుట్టింది. ఆర్‌వో ప్లాంట్ల ద్వారా కొనుగోలు చేసిన నీటిలో లేనటువంటి మినరల్స్, పోషక విలువలు అందేలా మిషన్ భగీరథనీరు అందిస్తున్నామని చెప్పారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని గౌరీదేవిపల్లి కొల్లాపూర్ నియోజక వర్గం ఎల్లూరు వద్ద ఏర్పాటుచేసి ప్లాంట్ ద్వారా నాగర్‌కర్నూల్, వనపర్తి, మహబూబ్‌నగర్, నారాయణపేట నియోజకవర్గాలోని సుమారు వెయ్యి గ్రామాలకు తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. అక్కడి నుంచి స్థానికంగా ఉండే ఓవర్ హెడ్‌వాటర్ ట్యాంక్‌ల ద్వారా ఇంటింటికీ నీటిని సరఫరా చేస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. పైపుల ద్వారా వచ్చే నీరు పలు చోట్ల లీకేజీలతో మురుగు చేసి తాగునీరు కలుషితంగా మారుతుందనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ప్రధాన నగరాలలో భూగర్భ డ్రైనేజీల వద్ద కలుషితం అధికంగా అయ్యే అవకాశాలు ఉన్నాయని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

### మూడు దశల్లో నీటిని శుద్ధిచేస్తున్న అధికారులు..

ఈ ప్లాంట్‌లో మూడు దశల్లో నీటిని శుద్ధిచేస్తారు. కెఎల్ఐ ప్రాజెక్ట్‌లోని అంతర్భాగమైన ఎల్లూరు రిజర్వాయర్ నుంచి నదీ నీటిని సేకరిస్తారు. ఈ నీటిని శుద్ధిచేసేందుకు మొదటగా గాలిలోకి నీటిని విడుదలచేసి ఆక్సిజన్ కలిసేలా ఆక్సినేషన్ చర్యలు చేపడుతారు. ఇందుకోసం ప్రత్యేకంగా వృత్తాకార నిర్మాణం చేపట్టి నీరు గాలిలోకి వెళ్లేలా అధిక పీడనంతో విడుదల చేస్తారు. ఆ తరువాత నీటికి ప్రీ క్లోరినేషన్ చేపడుతారు. ఈ ప్రక్రిలోని నీటిలోని ఆల్గే నాచు పేర్కొకుండా ఫెర్రిక్ ఆలమ్ లవణాలను నీటిలో కలుపుతారు. ఈ లవణాలు నీటిలో కలిసేందుకు ప్రత్యేక మోటర్ ఫ్లాష్ మిక్చర్ ద్వారా నీటిని కలియతిప్పుతారు. నీటిని మొత్తం కలియతిప్పి లవణాలు కలిసేలా చేస్తా రు. అక్కడి నుంచి రెండో దశలో క్లారిఫ్లా క్యూలేటర్‌లోని నీటిని విడుదల చేస్తారు. అల మ్ కలిపిన నీటిలో మడ్డిశాతం లేకుండా చేసేందుకు క్లారిఫ్లాక్యూలేటర్ సిస్టం లోని నీటిని పంప్ చేస్తారు. దీని ద్వారా నీటిలోని చిన్న చిన్న కణాలు ఒకేచోట చేరి మొత్తం క్లారిఫ్లాక్యూలేటర్ కింద భాగంలోకి చేరుతుంది. నలకలు లేని శుద్ధమైన నీరు పైకి వస్తుంది. మూడో దశలో ఫిల్టర్ బెడ్‌లోకి శుద్ధి చేసిన నీటిని పంపింగ్ చేస్తారు. వీటిలో ఫిల్టర్ మీడియా గ్రావెల్స్, సౌండ్‌తో కూడిన ఫిల్టర్ బెడ్‌లు ఉంటాయి. వీటిలోకి నీటిని పంపించి మరింత శుద్ధిచేస్తారు. ఈ నీటిని పోస్ట్ క్లోరినేషన్ ప్రక్రియ చేపట్టి సంప్‌లో నీటిని నిల్వ చేస్తారు. శుద్ధిచేసిన నీటిలో ఏ మేరకు మినరల్స్ ఉన్నాయనే అంశాన్ని తేల్చేందుకు ల్యాబ్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. స్వచ్ఛమైన నీరుగా నిర్ధారణ చేసుకున్న తరువాతే ప్రజల అవసరాలకు తగినట్టుగా నీటిని సరఫరా చేస్తారు.

### మిషన్ భగీరథనీటిపై అనుమానాలు

జులై మొదటి వారంలో గద్వాలతో పాటు ఉమ్మడి జిల్లాలో సరఫరా చేసిన మిషన్ భగీరథ నీటిపై ప్రజలు పలు అనుమాలు వ్యక్తం చేస్తున్నారు. కలుషిత నీటిని సరఫరా చేశారని విమర్శలు వస్తున్నాయి. గత సంవత్సరం జూలైలో కలుషితమైన శుద్ధజలాల వల్ల పైగా అస్వస్థకు గురయ్యారు. గతంలో కోడేరు మండ లంలో సైతం ఈ పరిస్థితి నెలకొంది. అస్తవ్యస్తమైన పైపులైన్ సిస్టంతో మరుగు నీరు వస్తుంది. మరుగు నీరు నివారణ చర్యలు తీసుకోవడంలో పాలకులు పూర్తిగా విఫలమవుతున్నారు. ఈ అంశంపై స్పందించిన అధికార యంత్రాంగం విచారణలు చేపట్టి, మిషన్ భగీరథ నీటిలో ఎలాంటి లోపాలు లేవని నిర్ధారణచేసి ప్ర కటించారు. అతిసార వ్యాధి ప్రబలడం ద్వారా చనిపోయారని చెప్పుకొచ్చారు. ఈ అంశంతో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మిషన్‌భగీరథ నీటిపై అనుమాలు వెల్లువె త్తు తున్నాయి. ఈ నీటిని తాగేందుకు ప్రజలు సుముఖత చూపడం లేదు. డబ్బులు పెట్టి నీళ్లను కొనుగోలు చేస్తున్నారు.




### ఎప్పటికప్పుడు మరమ్మతులు నిర్వహిస్తున్నాం

మిషన్‌బగీరథ ద్వారా వచ్చే నీరు శుద్ధమైనది. ఎక్కడా లీకేజీలు ఉన్నా వాటిని గుర్తించి వెంటనే మరమ్మతు పనులు చేయిస్తున్నాం. ప్రారంభంలో వేగంగా పను లు జరగాలనే తపనతో అక్కడక్కడ మురుగు కాల్వలో పైపులు వేసి ఉండవచ్చు. అయితే తమ దృష్టికి వస్తే.. వాటిని తొలగించి ప్రత్య మ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. సాంకేతిక కారణాలతో నీళ్లు ఆగితే 24గంటల్లో తిరిగి తాగునీరు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. ముఖ్యంగా మిషన్ బగీరథ నీరు ఆరోగ్యానికి మంచిది.

- మిషన్ భగీరథ ఏఈఈ, మహ్మద్ జిలానీ, నాగర్‌కర్నూల్

## మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

గ్రామపంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం మూసాపేట ఎంపీడీవో కార్యాలయం ఎదుట తెలంగాణ గ్రామ పంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్, సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై ప్రసంగిస్తూ గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, జీతాలురూ. 26వేలకు పెంచాలని, పెండింగ్ జీతాలు తక్షణమే చెల్లించాలని, పని ఒత్తిడి తగ్గించాలని, గ్రామాల్లో రాజకీయ వేధింపులు అరికట్టాలని డిమాండ్ చేశారు అనంతరం ఎంపీడీవో స్వరూప, ఎంపీవో సరోజకు వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. తమ హక్కులకోసం మీరు పోరాడండి సమయా నుకూలంగా పనులు చేయండి అని, ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు చేస్తామని, తపాలా బీమా10లక్షలు, ఇస్తామని ప్రభుత్వపరంగా రావాల్సిన అన్ని ఇంటిని అమలు చేస్తామని హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బాలనరసింహులు, శ్రీనివాస్, మధు, హనుమంతు, సర్దార్, ఖాదర్ లావణ్య, నాగమ్మ ,నరేందర్, బాలమ్మ, వెంకటయ్య, ఆంజనేయులు, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మహాసభకు తరలిన ముదిరాజ్‌లు

**వెల్దండ:** కల్వకుర్తి పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన ముదిరాజ్ మహాసభ బహిరంగ సభకు బుధవారం మండలం నుంచి ముదిరాజ్ కులస్తులు తరలి వెళ్లారు. ముదిరాజ్ కులస్తులు బుదార్‌పేట ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వాహనాల్లో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ముదిరాజ్ నాయకులు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్ కుల స్తులను బీసీ డి నుంచి బీసీఏ లోకి మార్చాలని డిమాండ్ చేశారు. ముదిరాజ్ కులస్తులకు ముదిరాజ్ బంధు ఏర్పాటు చేసి రూ.10 లక్షల ఆర్థిక సహాయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు బాదేపల్లి మల్లేష్ ముదిరాజ్, నాయకులు నూకం వెంకటయ్య, శేఖర్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, వెంకటయ్య ముదిరాజ్, మల్లేష్ ముదిరాజ్, దేవేందర్, ఎర్ర శ్రీను, రమేష్, ప్రహ్లాద్, మహేష్, నరసింహ ముదిరాజ్, బాలరాజు, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు ఆహ్వానం



**మహబూబ్ నగర్:** ఈనెల 27న అధికారకంగా నిర్వహించనున్న శ్రీ భగీరథ మహర్షి జయంతి ఉత్సవాలకు హాజరుకావాలని జిల్లా సగర సంఘం జిల్లా అధ్యక్షుడు, జిల్లా సర్పంచులు సంఘం అధ్యక్షుడు ప్రణిల్‌చందర్ కలెక్టర్ జి. రవినాయక్‌ను ఆహ్వానించారు. ఈ మేరకు బుధవారం సమీకృత జిల్లా అధికారుల భవన సముదాయంలో కలెక్టర్‌ను ఆయన ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం కలెక్టర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సగర సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సత్యం సగర, కో-శాధికారి నారాయణ సగర, రాష్ట్ర యువజన సంఘం ఉపాధ్యక్షుడు పల్లె చందర్, గాజులపేట సర్పంచ్ చంద్రశేఖర్‌సగర, జిల్లా సగర సంఘం సేవాసమితి ఉపాధ్యక్షుడు గడ్డమీద కృష్ణ, సంజీవ సగర తదితరులు ఉన్నారు.

## ఆర్టిజన్లపై నిర్బంధం ప్రయోగించడం ఉపసంహరించాలి : సీఐటీయూ

**మహబూబ్ నగర్:** రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నుంచి విద్యుత్ సంస్థలోని ఆర్టిజన్లు పీఆర్సీ పెంచాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తున్న ఆర్టీజనులను అక్రమంగా అరెస్టు చేయడం, కేసులు పెట్టడం, ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నలవెల్లి కురుమూర్తి బుధవారం ఒక ప్రకటనలో ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగులు, కార్మికులు తమ జీతభత్యాలు పెంచాలని పీఆర్సీ అమలుపరచాలని ఆర్టిజన్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాం డ్ చేస్తూ ట్రేడ్ యూనియన్ ఆక్ట్ ప్రకారంగా సమ్మెలో చేస్తున్న ఆర్టీజన్లను ఎక్కడికక్కడ అరెస్టు చేయడం, ప్రభుత్వ నిర్బంధ విధానాలను మానుకోవాలన్నారు. వారి సమ్మెకు సీఐటీయూ సంపూర్ణంగా మద్దతు తెలుపుతుందని కురుమూర్తి తెలిపారు. ప్రభుత్వం నిర్బంధం ఆపకపోతే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాలు జేఏసీగా ఏర్పడి పోరాటాలకు సిద్ధం కావాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.

## బీఆర్‌ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ- మిడ్జిల్

బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి యువకులు అభివృద్ధికి ఆకర్షితులై బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని వెలుగోముల గ్రామానికి చెందిన 20మంది కాంగ్రెస్ పార్టీ చెందిన మైనార్టీలు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. వారికి బీఆర్‌ఎస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి బీఆర్‌ఎస్‌లోకి చేరుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన జహంగీర్, ఫాష, మౌల, నిరజన్, మహ బూబ్, చాన్ ఫాష, నజీర్, జహంగీర్, హుస్సేన్, జబ్బార్, మైనదిన్, జహంగీర్, మున్న తదితరులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. బీఆర్‌ఎస్ మండల నాయకులు బాబా, బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.

## వరిధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**మిడ్జిల్ :** మండలంలోని వెలుగోముల గ్రాంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గడ్డం అంజమ్మతో ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి రైతు వరి కొనుగోలు కేంద్రాలలోని తాము పండించిన వరి పంటను అమ్ముకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ సదావకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్‌ఎస్ జిల్లా నాయకులు బాలు, మన్యం, డైరెక్టర్ సువర్ణ, ఉప సర్పంచ్ జరపటి రాములు, వార్డుమెంబర్ నాగయ్య, పార్టీ నాయకులు పోలేపల్లి సత్యనారాయణగౌడ్, చిర్ర లక్ష్మారెడ్డి, రాములు, మాసయ్య, జగత్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, చెదరవెల్లి శ్రీశైలం, మల్లయ్య, భూషమోని కృష్ణయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డయల్ యువర్ డీఎం

**అచ్చంపేట :** ఆర్టీసీ అచ్చంపేట డిపోలో గురువారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమంలో భాగంగా ఫోన్ నెంబర్ 9959226291కు డయల్ చేయాలని ఆర్టీసీ డిపో మేనేజర్ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ సంస్థ అభివృద్ధి బాటలోకి రావడానికి ప్రయాణికులు, మేధావుల సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. అదేవిధంగా ప్రయాణికుల సమస్యలు, డిపోల సమస్యలు తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

## సమ్మెకు అనుమతి ఇవ్వాలని వినతి

**మిడ్జిల్:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యల కోసం ఈ నెల 28 నుంచి మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ఎదుట రాష్ట్ర కమిటీ మేరకు సమ్మె నిర్వహిస్తున్నట్లు సమ్మెకు స్థానిక పోలీసులు అనుమతి ఇవ్వాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షుడు ఇమ్రాన్, మధు కుమార్, వెంకటేష్, శ్రీనివాసులు, లాలు ఖలీల్ స్థానిక పోలీస్‌స్టేషన్లో ఏఎస్ఐకి ఖాద్రికి బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. గ్రామాల అభి వృద్ధిలో పంచాయతీ కార్యదర్శులు ఎంతో కీలకంగా పనిచేశారని ఆదర్శంగా గ్రామాల ఎంపికకు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కీలకమని తెలిపారు. ప్రభుత్వం పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పట్టించుకోనందుకే సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. మండల అధికారులు, ప్రజాసంఘాల నాయకులు న్యాయమైన డిమాండ్ల కోసం పంచాయతీ కార్యాలయ సమ్మెకు మద్దతు ఇవ్వాలని కోరారు.



## ఉద్యమకారులు లేకుండానే బీఆర్‌ఎస్ సభలు

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వినోద్ కుమార్

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

నీళ్లు నిధులు నియామకాల కోసం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులు లేకుండానే బీఆర్‌ఎస్ ఆవిర్భా సభలు జరుగుతున్నాయని కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి వినోద్‌కుమార్ ఆరోపించారు. బుధవారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. సమాఖ్య వాదుల నిర్బంధాలను ఎదుర్కొని ప్రాణాలు సైతం లెక్కచేయకుండా తెలంగాణ పోరాటంలో పాల్గొన్న వారు నేడు టీఆర్‌ఎస్ పార్టీకి దూరంగా తెలంగాణ ద్రోహులు వివిధ నామినేటెడ్ పదవులు అనుభవిస్తూ పార్టీ ఆవిర్భాసభలు జరుపుకోవడం అన్యాయమన్నారు. కేసీఆర్ ఎనిమిదేళ్ల పాలనలో నీళ్లు, నిధులు నియామకాలు అమలు చేయడంలో ఘోరంగా విఫలమైయ్యారని ఆరోపించారు. పాలమూరు ఉమ్మడి జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిన ఎత్తిపోతల ప్రాజెక్టులు తప్ప ఎనిమిదేళ్లలో టీఆర్‌ఎస్ ఒక్క ప్రాజెక్టును చేపట్ట లేకపోయిందని ఆరోపించారు. ఈ రాష్ట్రంలో నిరుద్యోగులకు న్యాయం జరిగేంతవరకు కాంగ్రెస్ నిత్యం పోరాటం చేస్తుందని తెలిపారు. పార్టీ మాజీ అధికార ప్రతినిధి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడు తూ..అబద్దాలను పదేపదే చెబుతూ ప్రజలను మోసం చేసే బండి సంజయ్ పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేసే ప్రయత్నం చేశారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న 26 లక్షల ఉద్యోగాలు ముందు భర్తీచేసి తెలంగాణ యువతకు నిజాలు చెప్పాలని వారు ప్రశ్నించారు. నేటికీ రైల్వే, ఎల్ఐసీ, ఆర్మీ, కేంద్రీయ విద్యాలయాల్లో వేల సంఖ్యలో ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో యువతకు న్యాయం చేయడంలో ఎప్పటికీ బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు సాధ్యం కాదని ఒక్క కాంగ్రెస్ కే సాధ్యమవుతుందని వారు అన్నారు. ఈ సమావేశంలో మహిళా విభాగం అధ్యక్షురాలు వసంత, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు చంద్రశేఖర్, మీడియా సెల్ కన్వీనర్ బెనహర్ తదితరులు పాల్గొన్నారు.




## బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఎంపీ, ఎమ్మెల్యే



నవతెలంగాణ -బాలానగర్

మండలంలోని సూరారంలో బుధవారం నిర్వహించిన బొడ్రాయి ప్రతిష్ఠాపన ఉత్సవాల్లో ఎంపీ శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొడ్రాయికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన వారిని నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలో బస్టాండ్ షెడ్డును ప్రారంభించినట్లు గ్రామస్తులు తెలి పారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకుకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలను పరిశీలించిన ఎంపీడీవో

నవతెలంగాణ- బాలానగర్

మండలంలోని చిన్నరేవల్లి గ్రామంలో జరుగుతున్న నర్సరీ పనులను మండల అభివృద్ధి అధికారి కృష్ణారావు, ఎంపీడీవో బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నర్సరీలో తొందరగా జెర్మినేషన్ (ఎదుగుదల) వచ్చే గింజలను నాటాలని మొక్కలు పెరిగే వరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం మొక్కలు దృఢంగా పెరుగుతున్నాయని వారు అన్నారు. మొక్కలు రోడ్డు ఇరుపక్కల నాటేందుకు బంజర భూములలో నాటడానికి సిద్ధంగా ఉన్నాయని వచ్చే నెలలో అన్ని గ్రామాలలో నాటుతామన్నారు.

## కంటి వైద్యశిబిరం ప్రారంభం

నవతెలంగాణ -బాలానగర్

ఉచిత కంటి వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చిన్నంగుల గడ్డ సర్పంచ్ రవినాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కంటి వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రజలు సరైన చికిత్సలు చేయించుకో వాలన్నారు. అనుభవజ్ఞులైన డాక్టర్ల అందుబాటులో ఉన్నారని, అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నాయక్‌తో పాటు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

నవతెలంగాణ- కందనూలు

ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వీవోఏలు జిల్లా కేద్రంలోని రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షురాలు సుమతి మాట్లాడుతూ.. గత 10 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రమాద బీమా రూ. 10 లక్షల సౌకర్యం కల్పించాలని ఈ ప్రధాన డిమాండ్లతో సమ్మె చేస్తున్న ప్రభుత్వ ఏమాత్రం స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవ హరించడం దు ర్మార్గమైన చర్య ఆమె అన్నారు. కనీస వేతనం రూ. 26 అమలు చేయాలని, సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి, చందన, సుగుణ, తిరుపతమ్మ, రుకుంబి, అశోక్ రెడ్డి, మల్లేష్, ధర్మయ్య, రామస్వామి పాల్గొన్నారు.

నవతెలంగాణ- జడ్చర్ల

రాష్ట్రంలో ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వీవోఏలు మండల కేంద్రంలో రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపా రు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు సత్తయ్య మాట్లాడుతూ.. చాలీచాలని వేతనంతో పని చేస్తున్న ఐకేపీ, వీవోఏలపై ప్రభుత్వం కక్ష పూరిత ధోరణి అవలంబిస్తుందని ఆయన అన్నారు. వారికి కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని వారిని సెర్ప్ ద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వాసియా బేగం, రమాదేవి, స్వరూప, కల్పన, భాగ్యలక్ష్మి, ఫాతిమా, అలివేల, సరిత, అబేధా, తిరుపతమ్మ సుజాత, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- మిడ్జిల్

గతపదిరోజుల నుంచి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న ప్రభుత్వం పట్టించు కోవడంలేదని వీవోల సంఘం మండల అధ్యక్షులు సరిత ఆవేదన వ్యక్తం చేశారు. సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు. కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనను ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఎవోలు జంగయ్య, వెంకటయ్య, దేవమని, గీత, రూప అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

వీవోల సమస్యలు గొంతెమ్మ కోరికలు కావని ప్రభుత్వం ఇచ్చిన హామీలేనని వాటిని వెంటనే పరిష్కరించాలని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగినేని అభిలాష్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మండల వీవోలు చేపట్టిన నిరవధిక సమ్మె పదోరోజుచేరుకున్న సందర్భంలో భాగంగా సంపూర్ణ మద్దతు పలికారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీవోలకు ఉద్యోగ భద్రత కల్పించి ఐడి కార్డులు ఇవ్వాలని వారి కనీస వేతనం రూ. 26వేల రూపాయలు ఇవ్వాలని, బీమా సౌకర్యం కల్పించాలని, వీవోల పది రోజులుగా చేస్తున్న నిరవధిక సమ్మెను గుర్తించడం లో ప్రభుత్వం విఫలం చెందిందని, వీవోల సమస్యలు తీరేవరకు సమ్మెకు మద్దతుగా ఉంటామని ఆయన వీవోలకు ధైర్యాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వీవోల అధ్యక్షుడు గండు వెంకటయ్య, కార్యదర్శి సావిత్రి, మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తగిలి కృష్ణయ్య, పాపిరెడ్డి, జంగాచారి, హుస్సేన్, రాజు, చిన్న సైదులు ,శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, రాముడు, మజీద్, రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో..



కందనూలులో..



మిడ్జిల్‌లో..

## జిల్లా ప్రధాన న్యాయమూర్తిగా ఎంఆర్ సునీత

**వనపర్తి :** జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎం.ఆర్ సునీత బుధవారం బాధ్యతలు స్వీకరించారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యనిర్వాహకవర్గం అభ్యర్థన మేరకు బార్ అసోసియేషన్ కు వచ్చి, బెంజ్ అండ్ బార్ అసోసియేషన్కు సంబంధించి మంచి సంబంధాలు కొనసాగిస్తూ బార్ అసోసియేషన్న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ప్రధాన న్యాయమూర్తి భరసాఇచ్చారు.న్యాయవాదులు కేసులను త్వరగా పరిష్క రించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో నాగర్ కర్నూల్ ఇన్చార్జి జిల్లా జడ్జి రాజేష్ బాబు, వనపర్తి సీనియర్ సివిల్ జడ్జి రజిని, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి జానకి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సీ. మోహన్ కుమార్ యాదవ్, ఉపాధ్యక్షులు డీ. కృష్ణయ్య, కే అనంత రాజ్, జాయింట్ సెక్రెటరీ ఎండీ మహమ్మద్, బార్ అసోసియేషన్ ఇతర సభ్యులు, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.



## తడిసిన వరి ధాన్యాన్ని.. కొనుగోలు చేయాలి

**ఆత్మకూరు :** తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మండల అధ్యక్షులు పరమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం రాత్రి మండలంలోని వివిధ గ్రామాలలో రైతులు కోసి ఉంచుకున్న సమయంలో అకస్మాత్తుగా వర్షం రావడంతో రైతులు చాలా ఇబ్బందులకు గురయ్యారని అన్నారు. కొద్దిగా అక్కడక్కడ మరి ధాన్యం తడిసినదని, తడిసిన వారి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాలు కొద్దిగా ముందుగా ప్రారంభించి ఉంటే బాగుండేదని పేర్కొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధే బీఆర్ఎస్ ధ్యేయం

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి
- అప్పాయపల్లి, తండాలలో పల్లెనిద్ర



**వనపర్తి :** తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి జ్ఞాపకం సంక్షేమాన్ని, ప్రతి ఊరికి అభివృద్ధిని అందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. వనపర్తి మండలం అప్పాయపల్లి, అప్పాయపల్లి పరిధిలోని తండా లలో పల్లెనిద్రలో భాగంగా బుధవారం పర్యటించి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ అప్పాయిపల్లి నుండి గుంత తండా వరకు రూ.2.5 కోట్లతో 3.5 కిలోమీటర్ల బీటీ రోడ్డు ఏర్పాటు చేశామని తెలిపారు. అప్పాయపల్లి డబల్ బెడ్రూం ఇళ్ల వద్ద రూ.20 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎనిమిదేళ్లలో గ్రామాల స్వరూపం మారిపోయిందన్నారు. దేశంలోని ఏ రాష్ట్రంలోనూ గ్రామాలు ఇంత పరిశుభ్రంగా లేవన్నారు. సీఎం కేసీఆర్ ప్రణాళికాబద్ధమైన పరిపాలన మూలంగానే ఇది సాధ్యమయ్యిందన్నారు. పల్లెప్రగతి, పట్టణ ప్రగతిలతో సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించు కుంటున్నామని మంత్రి నిరంజన్ రెడ్డి చెప్పారు. హరితహారం, పల్లె ప్రకృతివనాలతో గ్రామాలకు కొత్త శోభ ఏర్పడిందన్నారు. వైకుంఠధామాల నిర్మాణంతో గ్రామాల్లో ఉన్న సుదీర్ఘ సమస్య తొలగిందన్నారు.సీసీ రహదారులు, డ్రైనేజీల నిర్మాణంతో గ్రామాలలో మురుగునీటి బాధ తప్పిందన్నారు. పరిశుభ్రతకు, పచ్చదనానికి తెలంగాణ పల్లెలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పల్లెలకు ఇచ్చిన అవార్డులే దీనికి నిదర్శనమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, బి ఆర్ ఎస్ నాయకులు కోళ్ల వెంకటేష్, అబ్బాయి పల్లి సర్పంచి, తాండాల సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షం.. అపార నష్టం



**వీపనగండ్ల :** అకాల వర్షంతో .. అపార నష్టం వాటిల్లినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలకేంద్రంతో పాటు సంగినేనిపల్లి, గోవర్ధనగిరి పలు గ్రామాలలో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతులు కొనుగోలు కేంద్రాలలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చింది. వర్షం రాకతో రైతులు కవర్లు తీసుకొచ్చి ధాన్యం మీద కవర్లు కప్పుకోవడం కవర్లలో వర్షపు నీరు నిలిచిపోవడంతో ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. పైన ఆగిన నీటిని బకెట్లతో బయటికి పారవాసి పనిలో రైతులు నిమగ్నమయ్యారు. గ్రామాలలో స్థలాలు లేక ధాన్యం ఆరబెట్టుకునేందుకు, పంట పొలాల్లోనే ఉండడంవల్ల ధాన్యం నీటిలో నిలిచి మొలక వచ్చే అవకాశం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . అరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకునే దశలో వర్షం రావడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వాపోయారు.ప్రభుత్వం కేంద్రాల్లో రైతులకు కవర్లు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఆయా గ్రామాల్లో పాక్షికంగా వరి ధాన్యం తడిసిపోయింది. అదేవిధంగా ఈదురు గాలులకు అక్కడక్కడ మామిడితోటల్లో మామిడికాయలు నెల రాలాయి. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తడిచిన ధాన్యాన్ని పరిశీలించిన చైర్మన్



**వనపర్తి రూరల్ :** మంగళవారం కురిసిన వర్షానికి వనపర్తి జిల్లా కేంద్రంలోని కొనుగోలు కేంద్రాల వద్ద తడిసిన ధాన్యాన్ని మార్కెట్ చైర్మన్ రమేష్ గౌడ్ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్లు బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో తడిసిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు. రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా మార్కెట్ కమిటీ చూసుకుంటుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని మంత్రి నిరంజన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.రైతులకు నష్టం వాటిల్లకుండా అన్ని చర్యలు తీసుకో వాల్సిందిగా అడిషనల్ కలెక్టర్కు మార్కెట్ చైర్మన్ కు మంత్రి ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గంధం పరంజ్యోతి, డాక్టర్ లతీఫ్ బండారు నంద, మార్కెట్ డీఎం స్వరణ్ జిత్ సింగ్ మరియు సెక్రెటరీ లక్ష్మయ్య గౌడ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఉపాధి కూలీల డబ్బులు చెల్లించాలి'




**ఆత్మకూర్ :** గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్నా కూలీ డబ్బులు చెల్లించాలనిమూలమల్ల గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు పట్టణంలోని ఉపాధి హామీ కార్యాలయం ఎదుట బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ రాజు మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలకు డబ్బులు చెల్లించడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయన్నారు. ఈ పథకం లో పనిచేసే వారికి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని ,రోజుకు రూ. 600 లు కూలి చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మూలమల్ల గ్రామ ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు ఎస్సైగా మహమ్మద్ అంజాద్

**ఆత్మకూరు :** ఆత్మకూరు మండలం పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ సబ్ఇన్ స్పెక్టర్గా బుధవారం మహమ్మద్ అంజాద్ బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు ఇక్కడ పనిచేసిన మహేష్‌గౌడ్ రోడ్డు ప్రమాదంలో కాలుకు గాయమైనట్లు సమాచారం.



# సకాలంలో పనులు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్
- ప్రతి శనివారం పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహణ
- పట్టణ ప్రాంతాల్లో స్వీప్ కార్యక్రమాలపై ప్రత్యేక శ్రద్ధ
- జిల్లా ఎన్నికల కార్యాలయంలో సోషల్ మీడియా బృందాల నియామకం
- వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

**నవ తెలంగాణ - వనపర్తి**

ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టీ. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ జాబితాలో ఎఫ్.ఎల్.సీ, పీ.ఈ.టీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఐ డీ ఓ సీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాదనలను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూనా లో మూడు రోజులలో పంపాలని ఆయన తెలిపారు. జూన్ మాసంలో ఈవిఎం, వివిప్యాట్ల ఎఫ్.ఎల్.సి



నిర్వహించాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సి పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్.సి నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారి నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. ఫోటో సిమిలర్ ఎంట్రీ కింద తొలగించిన ఓట్ల వివరాలు, ఓటరు జాబితా నుంచి తొలగించిన ఓట్ల వివరాలు మరోసారి పరిశీలన పురోగతిపై జిల్లాల వారీగా ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినిట్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని ఆయన తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహించేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటీస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటీస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయాలని ఆయన తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అనుమానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికొట్టె విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలో సోషల్ మీడియా బృందాలను నియమించాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్ స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ.ఆర్.ఓ లు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 7.6 లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరోసారి తనిఖీ చేయాలని తెలిపారు. వీడియో సమావేశం అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేశారు. ఈ వీడియో సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ పాల్గొన్నారు.

## తాగునీటి సరఫరాలో ఇబ్బందులుండొద్దు : కలెక్టర్

**వనపర్తి :** జిల్లాలో తాగునీటి సరఫరా లో ఎలా ంటి ఆటంకం లేకుండా ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తాగునీటి అధికా రులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ లో మి షన్ భగీరథ పథకం తాగునీటి సరఫరాపై అధికారులతో చర్చిం చారు. ప్రస్తుత వేసవి ఉన్నం దున ప్రతి ఇంటికి నల్ల నీరు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు నీటి శుద్ధి కేంద్రాలనుండి నీరు సరఫరా జరిగేలా మిషన్ భగీరథ ఇంజనీర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ఇంకా జిల్లాలో ఏఏ గ్రామాలకు తాగు నీరు వెళ్లడం లేదో పూర్తిగా తెలుసుకో వాల న్నారు.అనంతరం



విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యుత్ సరఫరా లో ఎలాంటి ఆటం కం కలగకుండా విద్యుత్ సిబ్బంది ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు విద్యుత్ వైర్లు స్తంభాలు కూలి పోకుండా భద్రతా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా లో అన్ని విద్యుత్ లైన్లో పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'కంటివెలుగు' శిబిరం ప్రారంభం

**వనపర్తి రూరల్ :** వనపర్తి జిల్లా కేంద్రంలోని 30వ వార్డులోని జింగిడి పురం కాలనీలో బ్లాజుమ్ స్కూల్స్ లో బుధవారం కంటి వెలుగు కార్యక్ర మాన్ని మున్సిపల్ వైస్ చైర్మన్ ఆరోగ్య సిబ్బందితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చినటువంటి పథకంలో కంటి వెలుగు ఒకటిని ఈ పథకాన్ని అందరూ కూడా వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు కంటి వెలుగు కేంద్రానికి వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అవసరమైన వారికి ఉచితంగా అద్దాలు పంపిణీ చేయడమే కాకుండా ఆపరేషన్ అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు ఇప్పటివరకు వనపర్తి పట్టణంలో 30 కేంద్రాలలో కంటి వెలుగు కార్యక్రమం పూర్తయిందని ఇందులో 37,272 మందికి పరీక్షల నిర్వహించగా 3649 మందికి రీడింగ్ గ్లాసులు పంపిణీ చేయడం జరిగిందని మరొక 4699 మందికి ప్రిస్క్రిప్షన్ గ్లాసెస్ను రిఫర్ చేసినట్టు త్వరలో వాటిని కూడా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 799 మందికి సర్జరీ కోసం




రిఫర్ చేసినట్టు తెలిపారు ప్రజల్లో కంటి వెలుగు కార్యక్రమానికి అనూహ్యస్పందన వస్తుందని తెలిపారు ఇంత గొప్ప కార్యక్రమాన్ని తీసుకువచ్చిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి వనపర్తి పట్టణ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది కంటి వైద్యులు హర్షిత, ఎండీ ఖాదర్ , రాము, నిర్మల , రాజ్యలక్ష్మి కాలనీవాసులు రఘునాథ్ రెడ్డి , కురుమన్న , మద్దిలేటి పాపిరెడ్డిలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## హక్కు పత్రాలు ఇవ్వాలని ధర్నా..

**ఆత్మకూరు :** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి గోపి మాట్లాడుతూ దుంపైకుంటలో పేదలకు 1997లో ఇండ్ల స్థలాలు పట్టాలు ఇచ్చినా.. ఇప్పటివరకు హద్దులు చూపించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పేదల అక్కడ గుడిసెలు వేసుకోవడం జరిగిందని , ఇప్పటి వరకు ఎనిమిది నెలలు కావస్తున్న ప్రభుత్వం ,అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు. వెంటనే ఆ ప్రదేశంలో ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారని, అక్కడి ప్రజలకు నీళ్ల ,కరెంటు, హక్కుపత్రాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు బీ. వెంకటేష్, రమేష్, విజయ్, బుచ్చన్న, అనంతమ్మ, రవి తదితరులు పాల్గొన్నారు.



## భగీరథ జయంతిని జయప్రదం చేయండి

- జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్



**వనపర్తి రూరల్ :** భగీరథ జయంతిని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు మోడల తిరుపతయ్య సాగర్ అన్నారు. మంగ ళవారం పట్టణ సాగర సంగస్తుల తొ ఏర్పాటై జరగబోయే సభను ఉద్దేశి ంచి ఆయన మాట్లా డుతూ వనపర్తి జిల్లా కేంద్రంలోని పట్టణ సగర సంఘం భవనం నుంచి 27.04.2023 ఉదయం 8 గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభం అవుతుంది.కావున అన్ని మండ లాలు, గ్రామాలు, పట్టణం నుంచి సగర బంధువులందరూ హాజరు కావాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కలెక్టర్ తదితర ప్రముఖులు హాజరై భగీరథ చౌరస్తాలో భగీరథ మహర్షికి పూలమాలలు సమర్పించ నున్నట్లు పేర్కొన్నారు. అక్కడి నుంచి మరికుంట భగీరథ మహర్షికి పూలమాలలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.అక్కడి నుంచి జిల్లా సగర కళ్యాణం మండపం వద్దా మీటింగ్ జరుగుతుందని. సగరులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయగలరని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సగర ఉపాధ్యక్షులు చిలుకా సత్యం సాగర్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చీర్ల విష్ణు సాగర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె సత్యనారాయణ సాగర్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు గుంటి వినోద్ సాగర్, సగర ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు సాగర్, జిల్లా ఉపాధ్యక్షుడు స్వామి సాగర్, పెబ్బేటి శ్రీనివాసులు, చీర్ల జనార్ధన్, పట్టణ యువజన అధ్యక్షుడు మహేష్ సాగర్, నాచనల్లి రాజు సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## రేపు మండల సర్వసభ్య సమావేశం

**వీపనగండ్ల :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 28న శుక్రవారం 11 గంటలకు మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ కమలేశ్వర రావు అధ్యక్షతన నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని జెడ్పీటీసీ, ఎంపీటీసీలు , సర్పంచులు,తూంకుంట సింగిల్ విండో చైర్మన్, రైతు బంధుమండల అధ్యక్షులు, కొల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్, వివిధ శాఖల అధికారులు విధిగా హాజరుకావాలని కోరారు.

## రేపు ఉద్యోగమేళ

**వనపర్తి :** జిల్లాలోని నిరుద్యోగులకు ఈ నెల 28న ఉద్యోగమేళ నిర్వహించనున్నట్లు జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి మహమ్మద్ జానీ పాషా బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయం వారి ఆధ్వర్యంలో Sustiraa Infra Project Ltd(Hyderabad. Druvanth సొల్యూషన్ Jadcherla)& Sri Vijaya Bio Fertilizers లో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ , బ్రాంచ్ రిలేషన్ ఎగ్జిక్యూటివ్స్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సి, ఎస్. డిగ్రీ B Tech , & ITI (All Trades ఈ కంపనీలలో 185 ఉద్యోగ ఖాళీల భర్తీ కోసం 28నఉదయం 10.30గంటల నుంచి ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. అర్హత,ఆసక్తి కలిగిన 18 నుంచి 28 సంవ త్సరాల వయస్సు గల నిరుద్యోగ అభ్యర్థులందరూ రామాలయం వద్ద నున్న పీఎంకే సెంటర్ లేదా శ్రీ సరస్వతి శిశు మందిర్లో నిర్వహించే "ఉద్యోగ మేళా"కు హాజరు కావాలని కోరారు. ఎన్నికైన అభ్యర్థులకు వివిధ పోస్టుల వారీగా నెలకు రూ. 10,000 నుంచి రూ.18,000ల వరకు వేతనం ఉంటుందన్నారు. వివరాలకు ఎంప్లాయిమెంట్ కార్యాలయ సిబ్బందిని లేదా సెల్. 948568830, 9550205227, 9912605508లను సంప్రదించాలని సూచించారు.

## టి-సేవ్ నిరుద్యోగ దీక్షకు మద్దతు



**వనపర్తి :** తెలంగాణ వైఎస్సార్‌టీపీ ఆధ్వర్యంలో ఆ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేపట్టిన టి–సేవ్ నిరుద్యోగ దీక్షకు వనపర్తి జిల్లా నాయకులు మద్దతు తెలిపారు. హైదరాబాదులోని ఇందిరా పార్క్ వద్ద షర్మిల చేపట్టిన దీక్షకు వైఎస్సార్‌టీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ మెం బర్ వనపర్తి నియోజ కవర్గ ఇన్చార్జి బూజల వెంకటేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ టీపీ నాయకులు బుధవారం దీక్షలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా బూజల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకను అణచి వేయడానికి కేసులు పెట్టి కుట్రపూరిత, మోసపూరితంగా పోలీసులతో మహిళపై జులూమ్ చేసి కేసులు పెట్టించడం సిగ్గుచేటు అన్నారు. దీక్షకు మద్దతు తెలిపిన వారిలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు మహేష్, జిల్లా యూత్ అధ్యక్షులు బోడుపల్లి సతీష్ కుమార్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అన్వర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి పరమేష్, వనపర్తి మండల అధ్యక్షులు కాంతయ్య మండల యూత్ అధ్యక్షులు సందీప్, రాజశేఖర్, 98 వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల పరిశీలన

**ఆత్మకూరు :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు.. ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మంగళవారం తాహసీల్దార్ ఎస్. సింధుజ పరిశీలించారు. ఎలాంటి నష్టం జరగలేదని తెలిపారు.

## అవార్డులకు ముందుండాలి : డీఆర్‌డీఓ

**వనపర్తి :** గ్రామ పంచాయతీలు అవార్డులకు ముందుండాలని డి ఆర్ డి ఓ నరసింహులు తెలిపారు. బుధవారం గ్రామ పంచాయతీ స్వచ్ఛ సర్వేక్షన్ 2023 పై అవగాహన కల్పించారు. వెయ్యి నుండి 5వేల పైన జనాభా గల గ్రామ పంచాయతీలలో స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాల వల్ల జాతీయ స్థాయి, రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి అవార్డులు అందుకోవడానికి వీలుంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని 58 గ్రామ పంచాయతీలకు స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిపిఓ సురేష్ ,అడిషనల్ డీఆర్ డీ ఓ కృష్ణయ్య, డియల్. పీఓ. సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే బీరం హర్షవర్థన్ రెడ్డి



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

రైతుసంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని దేవుని తిరుమలాపురంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యాసంగిలో పండించిన వరి ధాన్యాన్ని మధ్యదళాలరీల ప్రమేయం లేకుండా రైతు నేరుగా గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు వరి ధాన్యాన్ని అమ్ముకోవాలని అన్నారు. ప్రతి రైతు వరి కొనుగోలు కేంద్రాలలోని తాము పండించిన వరి పంటను అమ్ముకోవాలని ఆయన రైతులకు సూచించారు. ఈ సదావకాశాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరి ధాన్యాన్ని పరిశీలించి, రైతులకు అధైర్య పడద్దని ధైర్యం, ఇట్టి వరి ధాన్యాన్ని కూడా ప్రభుత్వమే ఉంటుందని రైతులకు ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వి సత్యం, మార్కెట్ కమిటీ చైర్మన్ కిషన్‌నాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, కట్ట రాజేందర్ గౌడ్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పి నాగరాజు, ఉప సర్పంచులు శ్రీనివాసులు, పబ్బతి అజయ్‌కుమార్, ఎంపీటీసీ ప్రతాప్‌రెడ్డి, సింగిల్ విండో డైరె క్టర్లు పి యాదగిరి, దండు చంద్రయ్య, మాజీ జెడ్పీటీసీ సింగారం వెంకటయ్య, సీఈవో కృష్ణ కు మార్, ఏఈవోలు జానకి రాములు, ముజాబి, బీఆర్ఎస్ నాయకులు మేకల చంద్రయ్య, జక్కుల నరసింహ, కర్ణాకర్‌రెడ్డి, కట్ట యాదగిరి, కరుణాకర్‌రెడ్డి, బీరం శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించండి : బీఎస్పీ



నవ తెలంగాణ- కందనూలు

బీఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ను బీఎస్పీ నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ అసెంబ్లీ ఇన్‌చార్జ్ కొత్తపల్లి కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని అన్నారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉండటం దారు ణమని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనాలు మాని, రైతుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల వరి, మొక్కజొన్న, మామిడి రైతులు నష్టపోతున్నారని ప్రభుత్వం వెంటనే ఆదుకోవా లని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కారంగి బ్రహ్మయ్య, జిల్లా కార్యదర్శి మోహన్ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షుడు పృథ్వీరాజ్, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, కో-శాధికారి ఆనంద్, మండల అధ్యక్షుడు కళ్యాణ్, నాయకులు రాంచందర్, శంకర్, దర్గాస్వామి, కంట్రోల్ రాజ్, కృష్ణయ్య, బీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణ, బీకేవీ జిల్లా అధ్యక్షుడు గుడిపల్లిశ్రీకాంత్, సోషల్ మీడియా కన్వీనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వరాజ్య పాదయాత్ర విజయవంతం చేయాలి

- డీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సాయి మహారాజ్



**కందనూలు:** తెలంగాణ రాష్ట్రంలో మూడు కోట్లమంది బీసీ, ఎస్సీ, ఎస్టీల రాజ్యస్థాపన కు డాక్టర్ సీహెచ్ విశారదన్ మహారాజ్ పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాద యాత్ర విజయవంతం చేయాలని డీఎస్పీ జిల్లా అధ్యక్షులు సాయిమహారాజ్ పిలు పునిచ్చారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం మార్చి 15న స్వరాజ్య పాదయాత్ర స్వశక్తి, స్వధర్మం, స్వరాజ్యంకోసం ఈ సుదీర్ఘ కాలినడక 32జిల్లాల మీదుగా కొనసాగుతూ లక్షలా దిమంది పీడిత ప్రజలని కలుసుకుంటూ 33వ జిల్లా హైదరాబాద్‌లో కొనసాగుతూ 412రోజుల్లో పదివేల కిలోమీటర్లు పూర్తిచేసుకుని హైదరాబాద్ ఎల్బీనగర్‌లోని సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో లక్షలాది మందితో జరిగే భారీ బహిరంగ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బహిరంగ సభకు సంబంధించిన గోడ పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు శంకర్‌మహారాజ్, రామచందర్, సురేష్ మహారాజ్, నాయకులు సైదులుమహారాజ్, మండలాల అధ్యక్షుడు భీం రావు మహా రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న పంటలకు పరిహారం చెల్లించాలి



నవతెలంగాణ- కొల్లాపూర్

మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం ముందు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని సీనియర్ అసిస్టెంట్ గోవింద్ రెడ్డికి అందజేశారు. అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని రైతు సంఘం మండల కార్యదర్శి బి బాలపీరు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాల్లో వడ్ల రాశులు తడిసిందని, వరి, మామిడి తోటలు బాగా దెబ్బతిన్నదని అన్నారు. రాత్రి అకాల వర్షంతోపాటు ఈదురు గాలులు విపరీతంగా వీచటం మూలం గా మామిడి, నిమ్మ పంటలు తీవ్రంగా నష్టపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఐకేపీ కేంద్రాల్లో ఉన్న దాన్యానికి ప్రభుత్వమే బాధ్యత వహించి నష్టప రిహారం చెల్లించాలన్నారు. అధికారులు తక్షణమే ఐకేపీ కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి తడిసిన, రంగు మారిన ధాన్యాన్ని వెంటనే కొను గోలు చేసి మద్దతు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో రైతు సంఘం నాయకులు కురుమయ్య, ముసలయ్య, రాముడు, మల్లేష్, భాస్కర్, చంద్రు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## డిగ్రీ బ్యాక్ లాగ్ సబ్జెక్ట్స్ రాసుకునేందుకు
## ఈనెల చివరి అవకాశం

నవతెలంగాణ- కందనూలు

నాగర్ కర్నూల్ డిగ్రీ ఇయర్ వైస్ బ్యాక్ లాగ్ పరీక్షలకు సంబం ధించి ప్రత్యేక నోటిఫికేషన్ విడుదల చేసినట్టు ఐడీ (ప్రభుత్వ డిగ్రీ కళాశాల సైన్స్) కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా తెలిపారు. 2010 - 11 నుంచి 2015 -16 మధ్యకాలంలో డిగ్రీ అడ్మిషన్ పొంది మిగిలిపోయిన సబ్జెక్టులను చివరి అవకాశంగా రాయడానికి వీలు కల్పించ డమైం దని ఫైన్ లేకుండా ఈ నెల 29 వరకు ఫైన్‌తో మే 5 వరకు పరీక్షఫీజు చెల్లించి విద్యా ర్థులు పరీక్షలకు సిద్ధం కావాలని ప్రిన్సిపల్ తెలిపారు. 2010 -11 నుండి 2014-15 వరకు పరీక్షఫీజుతో పాటు ప్రతి సబ్జెక్టుకు ఐదువేల రూపాయల చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాలని అదేవిధంగా 2015 - 16 వారు పరీక్ష ఫీజుతో పాటు సబ్జెక్టుకు రూ.1000 చొప్పున పరీక్ష ఫీజు చెల్లించాలని తెలిపా రు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

**కందనూలు:** ధాన్యం కొనుగోలు కేంద్రాలను గ్రామాలలో ఏర్పాటు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం మండల కమిటీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక పోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని గ్రామాల్లో రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసిపోయిందని ఆ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు లేక పోవడంతో రైతులు మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకొచ్చి ఇబ్బందులు పడుతున్నారని మార్కెట్లో సరైన వసతులు లేవన్నారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అక్కడ ధాన్యం తడవకుండా రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిం చాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జిఅశోక్, కమిటీ సభ్యులు రామయ్య, నాగరాజుగౌడ్, శివ, బాలరాజు పాల్గొన్నారు




# ఓటరు జాబితా పారదర్శకంగా ఉండాలి

- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి ఓటరు జాబితాలో తప్పులు లేకుండా పా రదర్శకంగా ఉండేవిధంగా కృషి చేయాలని కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ సూచించారు. బుధవారం ఉదయం కలెక్టరే ట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్డీవోలు, తాసిల్దార్‌తో తుది జాబితా రూపకల్పనపై సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈ సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నందున జిల్లాలో ఓటరు జాబితా పారదర్శకంగా, ఎలాంటి తప్పులు లేకుండా తుది జాబితా రూపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చివరి క్షణంలో ఓటరు జాబితాలో ఈ వ్యక్తి పేరు లేదని కానీ ఉన్న పేరును సమాచారం లేకుండా తొలగించొద్దని, లేదా ఒకే వ్యక్తి పేరున ఒకటి కంటే ఎక్కువ ఓట్లు కలిగి ఉండటం, మృతిచెందిన వారి పేర్లు సైతం ఓటరు జాబితాలో ఉండటం వంటివి లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని పకడ్బందీగా ఓటరు జాబితా రూపొందించు కోవాలన్నారు. ఎన్నిక నోటిఫికేషన్ పడ్డాక బోగస్ ఓట్లు ఉన్నాయని ఆరోపణలు వస్తుంటాయని అలాంటి వాటికి ఆస్కారం లేకుండా చూడాలన్నారు. దీనికొరకు అన్ని రాజకీయ పార్టీలు వెంటనే తమ రాజకీయ పార్టీ తరపున ప్రతి పోలింగ్ బూత్‌కు ఒక సహాయ బీఎల్‌వోను నియమించి అట్టి జాబితాను తాసిల్దార్‌కు అందజేయాలని కోరారు. తాసిల్దార్ అన్ని పోలింగ్ బూత్‌లకు బీఎల్‌వోలను నియమించి శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. తమ బూత్‌స్థాయిలో 18సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరికీ ఓటరు జాబితాలో పేరునమోదు చేయించడం, మృతిచెందిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించడం, ఏ బూత్ ఓటరు అదే ఏరియాలో ఉండేవిధంగా చూసుకోవడం, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ ఓట్లు ఉంటే తొలగించాలన్నారు. అయితే ఏ వ్యక్తి పేరునైనా సరే ఓటరు జాబితా నుంచి తొలగించేటప్పుడు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని, డిప్యూటీ తాసిల్దార్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్ధారణ చేసుకున్నాకే తొలగించాలని ఆదేశించారు. అందుకు సంబంధించిన పూర్తి డాక్యుమెంట్స్ సైతం ఉండాలని సూచించారు. మండల స్థాయిలో ప్రతి బుధవారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసుకోవాలని తాసిల్దార్‌లను ఆదేశించారు. కొత్తగా పేరు నమోదు చేసుకున్న వారందరికి ఎపిక్ కార్డు వచ్చేవిధంగా చూడాలని తెలియ జేశారు. ఒకే ఇంట్లో ఆరుకంటే ఎక్కువ ఓట్లు ఉంటే డిప్యూటీ తాసిల్దార్ స్వయం గా వెళ్లి పరిశీలించాలని ఆదేశించారు. ఏక్కడైతే ఓటరు నమోదు శాతం తక్కువగా ఉందో అక్కడ ఓటరు నమోదుకోసం స్వీప్ యాక్టివిటీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ మోతిలాల్ తాసిల్దార్లకు, రాజకీయ పార్టీ ప్రతినిధులకు కొత్త ఓటర్ల నమోదు, మృతి చెందిన ఓటర్ల పేర్లు తొలగించడం, సవరణలు ఎలా చేయాలి, నియమ నిబం ధనలపై అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు, తాసిల్దార్లు, ఎన్ని కల డీటీలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, కంప్యూటర్ ఆపరేటర్లు ఉన్నారు.

# మేడేను జయప్రదం చేయాలి

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు

నవతెలంగాణ- అచ్చంపేట

మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు పిలుపునిచ్చారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని సంఘాలతో మేడే సన్నాహక సమా వేశం పట్టణంలోని తెలంగాణ భవనంలో నిర్వహించారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడారు. మేడే పండుగను కార్మికవర్గం ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాలను ఎగిరేసి, మే 1న తమ హక్కులకోసం పోరాడి సాధించుకున్నటువంటి రోజు అని కొనియాడారు. 1886 సంవత్సరంలో చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినానికై కార్మిక వర్గం పోరాటం చేస్తే అక్కడున్న నిరంకుశ ప్రభుత్వం కార్మిక వర్గంపై తుపాకీ తూటాలకు చాలామంది కార్మికులు పోరాటంలో చనిపోయారని అన్నారు. కార్మికవర్గం పోరాడి సాధించుకున్న పనిగంటల దినాలను కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఎనిమిది గంటలపని దినాలను రద్దుచేసి 12గంటల పనిదినాలను చేయమని కార్మికులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. కార్మికులకున్న 29చట్టాలను నాలుగు లేబర్‌కోడ్‌లుగా తీసుకొచ్చి కార్మికవర్గానికి ఎటు వంటి హక్కులు లేకుండా చేసిందన్నారు. కార్మిక చట్టాల ప్రకారంగా ఒక్క కార్మికునికి కనీస వేతనం రూ. 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ, గిరిజన సంఘం రాష్ట్ర నాయకులు దేశ్యానాయక్, పెయింటర్స్ యూనియన్ నాయకులు పాండు, సాయి, గ్రామ పంచాయతీ యూనియన్ నాయకులు బాలస్వామి, నాసరయ్య, మున్సిపల్‌వ ర్కర్స్ మహిళా నాయకురాలు శాంత మ్మ, మంజుల, కళమ్మ కృష్ణమ్మ, అరుణ, విద్యుత్ యూనియన్ నాయకులు శ్రీను, కూరగాయల మార్కెట్ యూనియన్ నాయకు లు పర్వతాలు, రాజు, ఎస్టబ్ల్యూఎఫ్ నాయకులు ఎస్ వెంకటయ్య పాల్గొన్నారు.


అచ్చంపేటలో.


కందనూలులో..

**కందనూలు:** మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో అన్ని సంఘాలతో మేడే సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మేడే పండుగను కార్మి కవ ర్గం ప్రపంచవ్యాప్తంగా ఎర్రజెండాలను ఎగిరేసి, మే 1న తమ హక్కులకోసం పో రాడి సాధించుకున్నటువంటి రోజు అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలు విధానాడాలని దానికోసం భవిష్యత్తులో మేడే కార్మిక స్ఫూర్తితో మరిన్ని పోరాటాలు ఉధృతం చేయాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కో-శాధికారి కొంపల్లి అశోక్ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, తిరుపతయ్య, తెలంగాణ పబ్లిక్‌ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడుకురుమూర్తి, చింత శివ, వీవోఏల సంఘం మండల అధ్యక్షురాలు సుమతి, ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు లక్ష్మి, నర్మదా, వీఆర్ఏల సంఘం జిల్లా నాయకులు బాలస్వామి, టౌన్ హమాలి సంఘం నాయకులు ధర్మయ్య, కురుమయ్య, చందన, వెంకటస్వామి, తిరుపతయ్య, కృష్ణయ్య శంకర్ వెంకటేష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్

నవ తెలంగాణ- వెల్దండ



రాష్ట్రంలో అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ అన్నారు. బుధ వారం కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మోతి లాల్ నాయక్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ చేస్తామన్న హామీ ఏమైందని రాష్ట్ర ప్రభుత్వాన్ని అయన ప్రశ్నించారు. ఒక వైపు రైతుబంధు పేరుతో పెట్టు బడిదారీ ధనిక రైతులు లాభం చేస్తూ కోట్ల రూపాయలు కట్టబెడుతున్నారని ఆయన ఆరోపించారు. చిన్నసన్న కారు రైతుల కొద్ది మొత్తంలో పెట్టుబడి సాయం మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అలాగే రైతులకు అనేకమైన వ్యవసాయ సబ్సిడీలను ఇవ్వకుండా, ప్రోత్స హించకుండా అడ్డదారిగా వ్యవసాయ రంగ నిధులను దారి దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అయన కోరారు. లేని పక్షంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన సంబధిత ప్రభుత్వ శాఖల కార్యాల యాల ఎదుట ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి,యువజన కాంగ్రెస్ నాయకులు శివ నాయక్, శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి


తెలకపల్లిలో..


వెల్దండలో..

నవతెలంగాణ- తెలకపల్లి

రాష్ట్రంలో ఐకేపీ, వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వీవోఏలు మండల కేంద్రంలో రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీవోఏ లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం 26 వేల రూపాయలను ప్రకటించాలని తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివోఎలసంఘం మండల అధ్యక్షురాలు నాగలక్ష్మి కార్యదర్శి సుధా, ఉపాధ్యక్షులు ఖాజాజి వి ఓఏలు నీలమ్మ విజయ, ఉమా శివ పరహత్ బేగం, రామకృష్ణ సిఐటియు నాయకులు ఎం విజయ్ గౌడ్, మహేష్ తదితరులుపాల్గొన్నారు.

**వంగూరు:** వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వీవోఏలు మండల కేంద్రంలో రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వీవోల అధ్యక్షుడు మాట్లాడుతూ.. వీవోఏలకు కనీస వేతనం రూ.26 వేల రూపా యలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీవోలకు ప్రమాదబీమా సౌకర్యం కల్పించాల ని ఈఎస్ఐ, ఈపీఎఫ్ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రామస్వామి, లక్ష్మమ్మ, రవికిరణ్, బాలస్వామి, భాస్కర్, సైదులు, చిన్నమ్మ, రాధ, విజయ, సువర్ణ, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

**వెల్దండ:** సమస్యల పరిష్కారం సాధన కోసం వీవోఏలు చేపట్టిన దీక్షలలో భాగంగా మండల వీబీకే సంఘం ఆధ్వర్యంలో బుధవారం రోడ్డు ఊడ్చి తమ నిరసనను వ్యక్తంచేశారు. పదోరోజూ దీక్షల్లో పాల్గొన్న కార్మికులు మండల కేంద్రంలో రోడ్లను శుభ్రం చేశారు. ఇపటికైనా ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో మహిపాల్, వనిత, రవి, జ్యోతి, లక్ష్మి, ప్రసన్న, జ్యోతి, సునీత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

**పెంట్లవెల్లి:** వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వీవోఏలు మండల కేంద్రంలో రోడ్లు శుభ్రం చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు హన్మంతు మాట్లాడుతూ.. వీవోఏలకు ఉద్యోగభద్రత కల్పించి కనీసవేతనం రూ. 26 వేల రూపాయలను ప్రకటించాలని తమ సమస్యలను పరిష్క రించాలని భ్రుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గోపా ల్, వీవోఏల సంఘం నాయకులు మురళి, బాలకృష్ణ, వసంత, మధుకర్ పాల్గొన్నారు.


వంగూరులో..

## చదువుతోనే సమాజ అభివృద్ధి సాధ్యం

- ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు



నవతెలంగాణ- తెలకపల్లి

చదువుతోనే సమాజాభివృద్ధి కుటుంబ గౌరవం, ఆర్థిక అభివృద్ధి, అంతరాలు లేని సమాజం సాధ్యమని, ప్రతి విద్యార్థి లక్ష్య నిర్దేశంతో ముందుకెళ్లాలని మిషన్ ఎడ్యుకేషన్ ఫౌండర్, ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సీఎల్ ఆర్ విద్యాసంస్థలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ శిక్షణ, ప్రేరణ తరగతులు విద్యా సంస్థ కరస్పాండెంట్ వి రాజమహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ పరీక్షలు వచ్చినప్పుడే కాకుండా పోటీ పరీక్షలకు నిరంతరం కొంత సమయాన్ని కేటాయించి చదవాలని సూచించారు. చదువుతోపాటు తమ కు టుంబ సభ్యులకు తోడ్పాటు అందిస్తూ తల్లిదండ్రులకు సహకరించాలని కోరా రు. అదేవిధంగా తమకున్న జ్ఞానాన్ని పదిమందికి పంచడం ద్వారా నిజమైన స్వార్థకత ఏర్పడుతుందని సూచించారు. వచ్చే విద్యాసంవత్సరం నుండి తాను బోధించి పోటీ పరీక్షల కోసం సీఎల్‌ఆర్ విద్యాసంస్థ యాజమాన్యం ఉచితంగా డిజిటల్ తరగతులు ఏర్పాటు చేస్తాననడం సంతోషకరమని అన్నారు. అనంతరం విద్యాసంస్థ కరస్పాండెంట్ వి రాజమహేందర్‌రెడ్డి, విద్యాసంస్థ నిర్వాహకులు, విద్యార్థులు మిషన్ ఎడ్యుకేషన్ ఫౌండర్ ఎక్సైజ్ సీఐ ఏడుకొండలును ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రాజమహేందర్‌రెడ్డితో పాటు కళాశాలల ప్రిన్సిపాల్స్ ఎం ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకులు సి బాబయ్య వెంకటేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటల పరిశీలన

పెంట్లవెల్లి : మండలంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులకు కారణంగా దెబ్బతిన్న పంటలు వరి, మామిడి, మొక్కజొన్న, పంటలను మండలంలోని పెంట్లవెల్లి, జటప్రోలు, గోప్లాపూర్ గ్రామాల్లో బుధవారం సహాయ వ్యవసాయ సంచాలకులు రవి, మండల వ్యవసాయ అధికారి నాగరాజు క్షేత్రస్థాయిలో సందర్శించారు. జటప్రోల్లో వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. గోప్లాపూర్‌లో వేరుశనగ పంట 3.20 ఎకరాలు నష్టపోయినట్లు ప్రాథమిక అంచనా వేశారు. ప్రాథమిక నివేదికను ఉన్నతాధికారులకు పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ విలేజ్‌గా ఆవంచ



నవతెలంగాణ - తిమ్మాజిపేట

మండల పరిధిలోని అవంచ గ్రామం స్మార్ట్ విలేజ్‌గా ఎంపికైనట్లు వ్యవసాయ అధికారి కమల్ కుమార్ తెలిపారు. బుధవారం ఆవంచ గ్రామంలోని రైతు వేదికలో ఎక్స్టెన్షన్ ఎడ్యుకేషన్ ఆఫ్ ఇన్స్టిట్యూట్ హైదరాబాద్ ప్రొఫెసర్ డాక్టర్ ప్రీతి ప్రవీణ్ అగ్రి న్యూటి స్మార్ట్ విలేజ్ ప్రోగ్రాం కింద ఎంపికైన ఆవంచ గ్రామంలో రెండో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయంలో పండించి పంటలు కూరగాయలసాగు ఇతర విషయాలను ఆన్లైన్ సర్వే ద్వారా రైతుల సమాచారాన్ని సేకరించారు. అలాగే తమ ఇంటి పరిసరాలలో కూరగాయలను వేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో మండల వ్యవసాయ అధికారి కమల్ కుమార్, ఏఈవో సాయిరాం, గృహ విజ్ఞాన కళాశాల పీహెడీ విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## పిడుగు పడి మూడు పాడి గేదెల మృత్యువాత

**తిమ్మాజిపేట :** మండలంలోని చేగుంటలో ఎర్రగొల్ల భీమయ్య రైతుకు చెందిన మూడు గేదెలు పిడుగు పడి మృత్యువాతపడ్డాయి. మంగళవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు గేదెలను మేపి వ్యవసాయ పొలంలోనే కట్టివేసి ఇంటికి తిరిగి వచ్చారు. తెల్లవారు ఈదురు గాలులు ఉరుములతో కూడిన వర్షం ప డడంతో పిడుగు పడి మూడు గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. బుధ వారం ఉదయం గేదెలకు పాలు పిండేందుకు పొలానికి వెళ్లిన రైతు భీమ య్యకు మూడు గేదెలు మృతి చెంది పడి ఉన్నాయి. దాదాపు రూ. 3లక్షలు విలువచేసే పాడి గేదెలు మృతి చెందడంతో రైతు కుటుంబానికి నష్టం వాటిలి న్నట్లు తెలిపారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు స్పందించి తనకు సాయం చేసి ఆదుకోవాలని రైతు కోతున్నారు.

## గాంధీభవన్లో సమావేశం
## నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయం

**కందనూలు:** జిల్లా కేంద్రంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో ముఖ్య నాయకుల నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దయ్య యాదవ్ హాజరై ప్రసంగిస్తూ..75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో బీసీలను అణగ తొక్కుతూ ఈ దేశానికి సంపద సృష్టించేటటువంటి కులాలను విశ్రమించి తక్కువ జనాభా అగ్రవర్ణాలు ఈ దేశ సంపదను దోచుకుంటూ దోచుకున్న డబ్బుతో బీసీలను ఓటు బ్యాంకుగా వాడుకుంటూ బీసీలకు రాజ్యాధికారం దక్కకుండా చూస్తున్నారని అన్నారు. మంగళవారం జరిగిన గాంధీ భవన్లో కాంగ్రెస్ బీసీ నాయకులు సమావేశం నిర్వహించుకోవడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఇదే స్ఫూర్తితో ఇతర పార్టీలలోని నాయకులు బీసీ ప్రజా ప్రతినిధులు ఐక్యం కావాలని కోరారు.ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాళ్ల నిరంజన్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభం మల్లేష్ గౌడ్, జిల్లా కన్వీనర్ ఎం రవీందర్ గౌడ్. బీసీ సేన పట్టణ అధ్యక్షుడు కొత్ర శ్రీనివాసులు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై అవగాహన సదస్సు



నవతెలంగాణ -బిజినేపల్లి

మండలంలోని వసంతాపుర్ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ కళాశాల రాజేం ద్రనగర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయ బడిన జాతీయ సేవా సమితి శిభిరం లో రైతులకు భూసార పరీక్షలకిగాను మట్టి నమూనాలు ఎలా సేకరించాలి అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం, పాలెం కో-ఆర్డినేటర్ డా. టి. ప్రభాకర్‌రెడ్డి మట్టి నమూనాలు ఎలా సేకరించాలనే అంశాలపై కూలంకుషంగా రైతులతో వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసవాల సంఖ్య పెంచాలి : జిల్లా వైద్యాధికారి

**ఊట్కూర్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రసవాల సంఖ్య పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామ్ మోహన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. రికార్డ్ లను పరిశీలించారు. న్యూట్రి కిడ్స్‌కు సంబంధించిన గదిని ఏ విధంగా తయారు చేశారో పరిశీలించారు. ఐఎల్ఆర్. డీ ఫ్రీజర్ పనితీరును పరి శీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ప్రస వాల సంఖ్యపెంచాలని,ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలని ఒక కన్ఫరెన్స్ సమ న్వయ కమిటీ సమావేశానికి నిర్మించి కాన్పుల సంఖ్య పెరిగేలా డాక్టర్లు ,వైద్య సిబ్బందికి అవగాహన కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డాక్టర్ హబీబ్,ఆరోగ్యవిస్తరణ అధికారివిజయకుమార్, స్టాఫ్‌నర్స్, రాజశ్రీ పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు చేయాలి : ఎమ్మెల్యే



**ఊట్కూర్ :** రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఉట్కూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే చిట్టెం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు . ఈ కార్యక్ర మంలో ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ బాల్ రెడ్డి స్థానిక సర్పంచ్ సూర్య ప్రకాష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి అరవింద్ కుమార్ సింగల్ విండో అధికారులు సిబ్బంది మహమ్మద్ హుస్సేన్ తరుణ్ మహమూద్ బిఆర్ఎస్ మండల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు

# నిర్దేశిత పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

**ధరూర్ :** ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా పాటిస్తూ సకాలంలో నిర్దేశిత ఎన్నికల పనులు పూర్తి చేయాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుంచి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టీ. రవికిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ లతో ఓటర్ జాబితాలో ఎఫ్.ఎల్.సి, పీ.ఈ.టీ తొలగింపు, ఓటర్ ఎపిక్ కార్డుల జారీ తదితర అంశాలపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ వల్లూరు క్రాంతి కల్లెక్టరేట్ సమావేశం హాలు నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. రాష్ట్రముఖ్య ఎన్నికల అధికారి మా ట్లాడుతూ.. జిల్లాలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలకు రిటర్నింగ్ అధికారులను నియమించేందుకు ప్రతిపాద నల ను ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం, నిర్దేశించిన నమూ నా లో మూడు రోజులలో వంపాలని తెలిపారు. జూన్ మాసంలో ఈవీఎం, వీవీప్యాట్ల ఎఫ్.ఎల్.సీ నిర్వహి ంచాలని, రాజకీయ పార్టీలకు ముందస్తు సమాచారం అందించి వీడియో రికార్డింగ్ నిర్వహిస్తూ ఎఫ్.ఎల్.సీ పూర్తి చేయాలని అన్నారు. ఎఫ్.ఎల్ సీ నిర్వహణ అవసరమైన సామాగ్రిని తీసుకునేందుకు ప్రతి జిల్లా నుంచి నోడల్ అధికారిని నియమించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం ఉద్యోగులకు, సిబ్బంది శిక్షణ అందించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి మాస్టర్ ట్రయినర్ల నియామక ప్రతిపాదనలు ఏప్రిల్ నెలాఖరు వరకు అందించాలని అన్నారు. జిల్లాలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి, మినిట్స్ ను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం ఏప్రిల్ ఒకటి నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు కల్పిస్తూ సప్లిమెంటరీ ఓటరు జాబితా విడుదల చేయాలని, జిల్లాలో వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఓటరుగా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలో గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఓటింగ్ తక్కువ నమోదయిన ప్రాంతాల్లో ఓటరు ప్రాముఖ్యత కార్యక్రమాలను వినూత్నంగా నిర్వహిం చేందుకు ప్రణాళిక తయారు చేసుకోవాలని, జిల్లాలో పట్టణ ప్రాంతాల్లో స్వీప్ యాక్టివిటిస్ కోసం ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆయన అన్నారు. స్వీప్ యాక్టివిటిస్ నిర్వహణ కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారి నియామకం చేయా లన్నారు.ఎన్నికల సమయంలో ఎన్నికల వ్యవస్థ పై అను మానాలు సృష్టించే విధంగా సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలు సకాలంలో తిప్పికోట్టె విధంగా జిల్లా ఎన్నికల అధికారి కార్యాల యంలో సోషల్ మీడియా బృందా లను నియమి ంచాలని అన్నారు. గరుడ యాప్ లో ప్రతి బూత్‌స్థాయి అధికారి తప్పనిసరిగా లాగిన్ అయ్యేలా ఈ. ఆర్.ఓ లు




ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 7.6 లక్షల ఇండ్లలో 6 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్నారని, బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి మరో సారి తనిఖీ చేయాలని తెలిపారు . వీడి యో సమావేశం అనంతరం అధికారులతో కలెక్టర్ ఓటర్ల జాబితా పై పలు సూచనలు చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ,ప్రతి శని వారం అసెంబ్లీ నియోజకవర్గం పరి ధిలో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం నిర్వహించి ఓటరు జాబితాలో వచ్చే మార్పులు, ఎన్నికల కమిషన్ సూచనలు వివరించాలని కలెక్టర్ తెలిపారు. ఆలంపూర్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 49 తొల గించిన ఓట్ల ఉ నందున మరోసారి పూర్తి స్థాయిలో పరిశీ లన చేయాలని సూచి ంచారు. 18 మంది చనిపోయిన వారు ఉన్నందునవారు డెత్ సర్టిఫికేట్లు తీసు కోవాలని, షిఫ్ట్ అయిన వారి ఇంటికి వెళ్లి పక్క ఇంటి వారి నుండి పూర్తి వివరాలు తీసు కోవాలని , ఫార్మాట్ తయారు చేసి పంచాయతి సెక్రటరిలకు, సర్పంచులకు పంపి ంచా లని అధికారులకు ఆదే శించారు. ఈ వీడియో ఆర్ డీ ఓ రాములు,సూపరింటెండెంట్‌వరలక్ష్మి, సురేష్ పాల్గొన్నారు.

## రెండో రోజుకు చేరిన సమ్మె



వనపర్తిలో..

**వనపర్తి/గట్టు :** విద్యుత్ ఆర్టిజన్ వర్కర్స్ చేస్తున్న సమ్మె బుధవారానికి రెండో రోజుకు చేరుకున్నది. సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు సందర్శించి ఆర్టిజన్ సమ్మె కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఆర్టిజెన్స్ చేస్తున్న సమ్మె చాలా న్యాయసమతమైందని ఈ సమ్మె పై ఏస్మాప్రయోగించి రాష్ట్ర సంఘం అధ్యక్షులు సాయులు, కార్యదర్శిలను విధుల నుంచి తొలగించడం, 200 మంది కార్మికులను తొలగించడం అన్యాయమని మొదటి రోజు సమ్మె సందర్భంగా ఎక్కడికి అక్కడ ఆర్టిజెన్స్ ను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారని ఇది కార్మిక చట్టాలను ఉల్లంఘించడం తప్పా వేరే కాదన్నారు. కార్మిక చట్ట ప్రకారం 15 రోజుల ముందు సమ్మె నోటీసు ఇచ్చి సమ్మెలోకి పోవడానికి చట్టం చెబుతుందని సమ్మె హక్కును పోలీసులు ద్వారా అనిచి చేయడం అన్యాయం అన్నారు .104 సెక్షన్ విధించామని విద్యుత్తు కార్యాలయాలకు దగ్గర టెంట్లు వేసుకో రాదని వేసిన టెంట్ లు పీకేశారు. ఇది ప్రజాస్వామ్యానికి గోడ్డలి పెట్టు లాంటిది. కనీసం ఒక దగ్గర కూర్చొని తమ వానిని వినిపించేందుకు కూడా ప్రభుత్వం అనుమతించకపోవడం సరైనది కాదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి న్యాయమైన కోరికలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిజన్ విద్యుత్ ఉద్యోగులు సంఘం అధ్యక్షులు తిరుపతిరెడ్డి, జిల్లా కార్యదర్శి చెందు, అంజనేయులు, నరేందర్ పాల్గొన్నారు.

**గట్టు :** గట్టు తాహసీల్దార్ కార్యాలయం ఎదుట మహాత్మా గాంధీ సాక్షిగా 10వ రోజు వీఏఓలు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మహేష్, సురేష్, వీరేశ్ గౌడ్, తిరుమలేష్, బలిగెర జయన్న, జయరాజు, మహాదేవగౌడ్, ఆరగిద్ద వీరన్న, తొప్పెట్ల మర్సు వీరన్న, సాగదోన విజయ్, మునేశ్వరి పాల్గొన్నారు.

## అకాలవర్షంతో తడిసిన వరి ధాన్యం



**ఊట్కూర్ :** మండలంలో మంగళవారం రాత్రి అకాల వర్షం కురవడంతో మండలంలోని కొత్తపల్లి గ్రామంలో చేతికి వచ్చిన వరి పంట తడిసి ముద్దయిపోయిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గ్రామంలోని ముష్టిరాజుకు చెందిన రెండెకరాలు, నక్క నర్సింలు మూడు ఎకరాలు , పిరికిళ్లి నర్సింలు ఒక 1. 5 ఎకరా కురిసిన వర్షానికి కొంతవరకు నష్టానికి గురైందని రైతులు ఆందోళన చెందారు. అలాగే రాగి చెట్టు కొండన్న రవి ఇలా చాలా రైతులవి ధాన్యం తడిసిపోయాయని పేర్కొన్నారు ధాన్యం నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని బీజేపీ నాయకుడు ఆర్ నరసింహ డిమాండ్ చేశారు.

## పంచాయతీకార్యదర్శికి వినతి





**మల్దకల్ :** మండలంలోని నేతువానిపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ సంబంధించిన ట్రాక్టర్‌ను తమ సొంత పనులకు వాడుకుంటున్న వారిపై చర్యలు తీసుకోవాలని నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ అధ్యక్షుడు తిమ్మప్ప గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి కి బుధవారం వినతిపత్రం అందజేశారు. నేతివానిపల్లి సర్పంచ్ ఇష్టాను సారంగా వ్యవహరిస్తూ గ్రామపంచాయతీ ట్రాక్టర్లను గ్రామాభివృద్ధికి వాడకుండా, కేవలం తమ వ్యవసాయ పొలానికి తమ సొంత పనులకు గ్రామ పంచాయతీ ట్రాక్టర్‌ను వాడుకుంటున్నారని ఇప్పటికీ నాలుగు సంవత్సరాలు కావస్తున్నా పంచాయతీ ట్రాక్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఆపకుండా సర్పంచ్ వ్యవసాయ పొలం దగ్గర ట్రాక్టర్ ను ఆపుకోవడం సరైందా అని ప్రశ్నించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను సొంతపనులకు వాడుకుంటున్న సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలని , లేనిచో త్వరలో జిల్లా కలెక్టర్‌కి ఈ విషయంపై ఫిర్యాదు చేస్తామని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ కమిటీ నాయకులు వీరన్న, సత్యన్న, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలో ప్రీ స్కూల్ మేళా

**గట్టు :** మండలంలోని ఇందువాసి గ్రామంలోని అంగన్వాడి సెంటర్ లోని పిల్లల అభివృద్ధి పుస్తకం సంపూర్ణ అభివృద్ధి ఎలా ఉందని తల్లిదండ్రులకు ఆహ్వాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ గ్రామాలలోని మూడు సంవత్సరాల దాటిన పిల్లలను అందరిని కూడా సెంటర్లో చేర్చాలని కోరారు. అదేవిధంగా గర్భి ణులు, పిల్లలకు పౌష్టికాహారం సక్రమంగా అందించాలన్నారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు భాగ్యమ్మ , ఈరమ్మ , కావేరమ్మ , శ్రీల త , వీరమ్మ , పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# పత్తి రైతులు నష్టపోకుండా చూడాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి





**ధరూర్ :** ఖరీఫ్ సీజన్‌లో పత్తి రైతులు నష్టపోకుండా చూడాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి సీడ్ కంపెనీ ప్రతినిధులు, ఆర్గా నైజర్లను ఆదేశించారు.

బుధవారం కలెక్టరేట్ సమావేశ హాల్‌లో వ్యవసాయాధికారులు, సీడ్ కంపెనీ , అర్గానిజర్లతో ఏర్పాటు చేసిన సమావేశం లో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో కంపెనీలు, ఆర్గనైజర్ సమన్వయం తో రైతులకు నాణ్యమైన సీడ్ అందించేందుకు ప్లాన్ ఉండాలని అన్నారు. మీ ప్రొడక్షన్ ప్లాన్ సంబందిత శాఖకు తెలపాలని ఏ రైతు ఎన్ని ఎకరాలలో ఎంత సీడ్ వేస్తారనే సమాచారం ఉండాలని అన్నారు. పెయిల్ అయి న సీడ్ యొక్క వివరాలు ప్రతి రైతు యొక్క మొబైల్ నెంబర్ తీసుకొని సమాచారమివ్వాలని పేర్కొన్నారు. ఆర్గనైజర్ లు అగ్రిమెంట్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. కమిటి ఏర్పాటు చేసి ఇన్స్పెక్షన్ చేసి ఫెయులర్ సీడ్ కు సంబంధించి వీడియో గ్రాఫి, ఫోటోలు తీసి రైతులకు అందించాలని సూచించారు. ఘట్టు, కేటీదొడ్డి మండలాలకు సంబంధించి విద్యలో చాలా వెనుక బడి ఉన్నందున చైల్డ్ లేబర్ ను వాడకూడదని తెలిపారు. శాఖ తరపున ఏ ఇ లు టెక్నికల్ సపోర్ట్ ఇస్తూ రైతులకు కాట్టన్ సీడ్ సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించాలన్నారు. కంపెనీ నాణ్యమైన సీడీ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, కాటన్ సీడ్ రైతులకు మే. జూన్ ప్రొడక్షన్ ప్లాన్ డీటెయిల్స్ తెలపాలని, కంపెనీ వారు కాటన్ సీడ్ ప్రైజ్ పెరిగే విదంగా చూడాలని ఆదేశించారు. సమావేశంలో వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, వ్యవసాయ అధికారులు , అర్గనైజర్లు, సీడ్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

**మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి**

మహిళల ఆరోగ్యం పై తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టరేట్ చాంబర్‌వద్ద జిల్లా వైద్య ఆరోగ్య అధికారులతో మాట్లాడుతూ జిల్లా లో మూడు ఆరోగ్య మహిళ కేంద్రాలు ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.క్యాతుర్, మల్దకల్, మానవపాడు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మహిళా వైద్య అధికారులు ఉనందున ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మూడు కేంద్రాలను ప్రారంభించేందుకు వైద్యశాఖ సర్వం సిద్ధం చేసిందని పేర్కొన్నారు. మహిళల ఆరోగ్యంపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ ప్రత్యేకంగా ఆరోగ్య మహిళ కేంద్రాలను ఏర్పాటు చేసి ఇందులో ప్రత్యేకంగా ప్రతీ మంగళవారం మహిళలకు ప్రత్యేక ఓపీని ఏర్పాటు చేసి మహి ళలకు సంబంధించి క్యాన్సర్ స్క్రీనింగ్, ఓరల్ కాన్సర్, బ్రెస్ట్ కాన్సర్,డయాగ్నోస్టిక్ , సూక్ష్మపోషక లోపాలు , మూత్ర నాళిక ఇన్ఫెక్షన్స్ , పీసీవోడీ ,ఎస్ టీ ఐ , స్త్రీల శరీర బరువ నిర్వహణ తదితర మహిళల వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలోని అలంపూర్ మండలం క్యాతూరు, మానవపాడు, మల్దకల్ మండలాల్లో ప్రత్యేకంగా కౌంటర్లను ప్రారంభించేందుకు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రతి వారం కొంత మంది మహిళలు వచ్చేటట్లు ఆశా, ఏ ఎన్ ఎం లు సమీకరించాలని, రిజిస్టర్ ఏర్పాటు చేసి పేర్లు నమోదు చేసుకో వాలని అన్నారు. ప్రతి మహిళా ట్రీట్మెంట్ ద్వారా చెక్ చేసుకోవాలన్నారు. ప్రతీ మంగళవారం ప్రత్యేకంగా మహిళా విభాగంచే ప్రత్యేక డాక్టర్‌లతో మహిళలకు పరీక్షలు నిర్వహించి చికిత్సలు చేసేందుకు అన్ని ఏర్పాటైనట్లుతెలిపారు. సమా వేశంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ శశికళ, డాక్టర్ సిద్దప్ప, సుపరింతెన్డేంట్ డాక్టర్ కిషోర్, డాక్టర్ ప్రుశాలిని, డాక్టర్ స్రవంతి పాల్గొన్నారు.

# విద్యుత్ సబ్‌స్టేషన్ ఆపరేటర్‌కు షాక్

- తీవ్రగాయాలు , ఆసుపత్రికి తరలింపు
- మల్దకల్ ఎంపీపీ వై.రాజారెడ్డి పరామర్శ
- మెరుగైన వైద్యం అందించాలని సూచన



**మల్దకల్ :** విద్యుత్ ఆపరేటర్‌గావిధులు నిర్వహిస్తూ విద్యుత్ షాక్‌కు గురై తీవ్రగాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘటన మండలంలోని బిజ్వారం గ్రామం సబ్‌స్టేషన్లో చోటుచేసుకుంది.మంగళవారం అర్ధరాత్రి ఉరుములు, మెరుపులతో భారీ వర్షం వచ్చిన సందర్భంలో బిజ్వారం సబ్ స్టేషన్ లో కరెంటు నిలిచిపోవడంతో విధుల్లో ఉన్న విద్యుత్ ఆపరేటర్ రాముడు ( దాస్ ) సబ్ స్టేషన్ లో ఉన్న కరెంట్ స్తంభం ఎక్కి మరమ్మతులు చేస్తుండగా ఒక్కసారిగా ఇండెక్షన్ రావడంతో స్తంభం పైనుంచి కింద పడి తీవ్ర గాయా లతో ఉన్నా ఆపరేటర్ దాస్ తన మిత్రులకు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. దీంతో వెంటనే మిత్రులు సబ్ స్టేషన్ కు చేరుకొని గద్వాలలోని అనంత ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రి డాక్టర్ లు వైద్య నిమిత్తమై పరీక్షలు చేయగా ఆపరేటర్ రాముడు ( దాస్ ) కు ఎడమ చెయ్యి విరిగినట్టుగా, వీపు, నడుముల భాగాన బలమైన దెబ్బలు తగిలినట్టుగా డాక్టర్లు స్కానింగ్ రిపోర్ట్ ద్వారా గుర్తించారు. ప్రమాదం జరిగినదాన్ని పట్ల సమాచారం తెలుసుకున్న మల్దకల్ మండల ఎంపీపీ ఆస్పత్రికి చేరుకొని దాస్ ఆరోగ్యం పట్ల వివరాలు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ల కు సూచించారు. ఎంపీపీ రాజారెడ్డి వెంబడి న్యూస్ రిపోర్టర్ తిరుమలేష్, రాజయత్నం, రవి తదితరులు ఉన్నారు.

# రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు : ఏఎంసీ చైర్‌పర్సన్



**నారాయణపేటటౌన్ :** అకాల వర్షంతో రైతు లకు ఇబ్బందులు, నష్టంకలగకుండా చూడాలని నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఎం. జ్యోతి రాజు యార్డ్ అధికారులను బుధ వారం ఆదేశించారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షంతో యార్డులో ఖరీదుదారులకు చెందిన ధాన్యం బస్తాలు తడవడంతో మార్కెట్ చైర్ పర్సన్ ఎం. జ్యోతి రాజు, వైస్ చైర్మన్ లక్ష్మీకాంత్ పాలక వర్గ సభ్యులు యార్డు కార్యదర్శి, సిబ్బందితో కలిసి యా ర్డులో తడిసిన ధాన్యాన్ని బుధవారం పరిశీలించారు. యార్డ్‌కు రైతులు తీసుకువచ్చిన ధాన్యం తడవ కుం డా ముందస్తుగా టార్పాలిన్ కవర్లను అందు బాటులో ఉంచాలని కార్యదర్శి చంద్రశేఖర్‌ను ఆదేశించారు. వాతావరణ పరిస్థితులకు అను గుణంగా రైతులు తాము పండించిన ధాన్యాన్ని ఉదయం 10 గంటల లోపు యార్డ్ కు తీసుకు రావాలని సూచిం చారు. కమిషన్ ఏజెంట్లు రైతులకు తొందరగా ధాన్యాన్ని మార్కెట్ కు తీసుకురావాలని సమాచారం ఇవ్వాలని తెలిపారు. ప్రతిరోజు ఉదయం 11 గంటలకు ఖరీదు దారులు టెండర్ ప్రక్రియను ప్రారంభించాలని, ఒంటిగంట వరకు టెండర్ పూర్తి అయ్యేలా యార్డ్ అధికారులు తగిన చర్యలు తీసుకో వాలని ఆదే శించారు. ఖరీదుదారులు కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలను ఏరోజుకారోజు లారీలలో లోడు చేయించి ఎగుమతి చేయాలని అన్నారు. పెద్ద మొత్తంలో ధాన్యం విక్రయానికి వస్తే యార్డులోని షెడ్లలో రైతుల ధాన్యం కుప్పలను వేయించాలని తెలి పారు. మెప్మా ఐకేపీ కొనుగోలు కేంద్రం నిర్వాహ కులతో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.

**28న తొలి పాలకవర్గ సమావేశం..**

నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం తొలి సమావేశాన్ని ఈనెల 28న ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్పర్సన్ మోసట్ జ్యోతి రాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పాలకవర్గ సభ్యులు మార్కెట్ యార్డ్ అధికారులు సిబ్బంది విధిగా హాజరు కావాలని కోరారు.

## ఆలయ నిర్మాణానికి విరాళం



**నర్వ :** మండలంలోని ఉందికోడు గ్రామంలో నిర్మిస్తున్న ధనలక్ష్మి ఆలయ నిర్మాణానికి బీఆర్ఎస్ మండల నాయకులు,విగ్రహాల దాత దండు అయ్యప్ప బుధవారం ఉందేకోడు గ్రామంలో నిర్మిస్తున్న ఆలయం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు లక్ష ఒక్క వంద పదహారు రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఏ గ్రామంలో ఆలయాలు నిర్మించినా నా వంతు సహాయం చేయడంలో ముందు ఉంటానని అన్నారు.నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రతిష్టకు తనవంతు కృషి చేస్తానన్నారు. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం అని జోష్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు శెట్టి, స్థానిక సర్పంచ్ ఎస్ పావని, ఎపీసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, రైతు బందు మండల అధ్యక్షుడు ఎం చిన్నయ్య, బీఆర్ఎస్ నర్వ మండల అధ్యక్షుడు మహేశ్వర్ రెడ్డి, ఎంఎస్పీ జిల్లా నాయకులు గుడిసె వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు డీ. శంకర్, గడ్డం నర్సింలు, ఎస్ వెంకటయ్య ఉమాపతి, కేశవులు, కృష్ణయ్య, అయ్యన్న, గ్రామస్తులు , యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, యువజన కమిటీల ఎన్నిక



**నారాయణపేట టౌన్ :** నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం మల్ రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం నూతనంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కురువ గోపాల్, కమిటీ కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా తంబలి మహేష్ . కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాల్ రెడ్డి,మండల నాయకులు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శీను పాల్గొన్నారు.

## ఆరాధనోత్సవాలను జయప్రదం చేయండి

**మల్దకల్ :** కర్ణాటక వాగ్గేయకారుడు అర్జునాంసులైన శేషదాసుల 138 వ ఆరాధనోత్సవాలు గురువారం నుంచి ప్రారంభమై 29 వరకు జరుగుతాయని శేష దాస సేవా ట్రస్ట్ అధ్యక్షులు దీరేంద్ర దాస్, లక్ష్మీ వెంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ ప్రహల్లాద రావు తెలిపారు. బుధవారం దేవాలయ ఆవరణలో శ్రీశేష దాసుల ఆరాధన ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలను సర్పంచ్ యాకోబు, అర్చకులు మధుసూదనాచారి కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడురోజుల పాటు జరిగే ఉత్సవాలకు కర్ణాటక, ఆంధ్ర , తెలంగాణ ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటారని తెలిపారు. శ్రీ శేషదాస సేవా ట్రస్ట్, దాస సాహిత్య ప్రాజెక్ట్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలు శేషదాసుల వంశస్థులు దీరేంద్ర దాస్, రాఘవేంద్రదాస్, విష్ణుదాస్, ధరూర్ శేషగిరిరావు ఆధ్వర్యంలో ఏటా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూ



**గట్టు :** మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూ నిర్వహించారు అందులోనే భాగంగా గట్టు ఎస్బీఐ బ్యాంకు నుంచి 48 మంది దరఖాస్తు చేసుకోగా అందులో 28 మంది మాత్రమే హాజరయ్యారు.మాచర్ల యూని యన్ బ్యాంక్ 33 మంది దరఖాస్తు చేసుకోగా 12 మంది మాత్రమే హాజర య్యారు. ఈ ఇంటర్వ్యూలో ఎస్బీఐ మేనేజర్ శ్రవణ్ కుమార్ , యూ బీ ఐ మేనే జర్ పార్టీ బన్, ఎంపీడీవో చెన్నయ్య , ఎంపీ ఓ మహేష్ పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు ఆవుల మృతి

**ధరూర్ :** పిడుగుపాటుకు రెండు ఆవులు మృతి చెందిన ఘటన జోగులాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల పరిధిలో నీలహళ్లి గ్రామంలో చోటుచేసుకుంది.వివరాలు ఇలా ఉన్నాయి.. రైతు తుర్క నర్సింహులు, రెండు ఆవులు ఖరీదు రూ. 50000/లకు కొన్నాడు. రాత్రి సమయంలో 2:20 భారీ పిడుగు పడి రెండు ఆవులు రేపో మాపో డెలివరీ అయ్యే సమయంలో రెండు ఆవులు చనిపోయాయని రెత్తు ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత రైతుకు భరోసా ఇవ్వాలని గ్రామస్తులు కోరారు.